తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం, 22 జూలై 2024 | పేజీల్-12



## తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలి

### మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్

కేంద్ర ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించడమే కాకుండా ఖాజీపేట్ రైల్వేకోచ్ ప్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలి. మోదీ మిత్రపక్షాలపై ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలపై గత పదేళ్ల కాలంలో దృష్టి పెట్టడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈసారి తెలుగుదేశం పార్టీ పై ఆధారపడి మోదీ

మిగతా 2లో..

# చంద్రబాబు మాస్టర్ ప్లాన్‌కు రేవంత్ రెడ్డి చెక్!!

## తమ్ముడే పేకాటపేకాటే.. అన్నట్టు రేవంత్ వ్యవహారం?

**కమ్మ గ్లోబల్ సమ్మెట్ లోరేవంత్ కీలక వ్యాఖ్యలతోఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ అలెర్ట్ అయినట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటుజరిగిన నాటి నుంచి సీఎంగా చంద్రబాబు ఏపీలో పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా సంపదసృష్టిచేయాలనిభావిస్తున్న చంద్రబాబు.గతపదేళ్లవైసీపీ పాలన లో ఏపీకిబదులు తెలంగాణ రాష్ట్రం లోని హైదరాబాద్ పై ఫోకస్ చేసిన సీమాంధ్ర ప్రాంతానికి చెందిన పెట్టుబడిదారులను ఆకట్టుకునే ప్రయత్నం వ్యూహాలు రచిస్తున్నారు.**

### కమ్మగ్లోబల్ సమ్మెట్ లో రేవంత్ కీలకకామెంట్స్హా

### వారినిపొగడ్తలతోముంచెత్తటం వెనుకరేవంత్ పక్కావ్యూహం?

### రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో కమ్మ సామాజిక వర్గం మొత్తం ఫిదా?

చెన్నూరి అన్వేషి ప్రత్యేక ప్రతినిధి ప్రజాజ్యోతి



**తమ్ముడు తమ్ముడే పేకాట పేకాటే, లిఅన్నట్టు రేవంత్ వ్యవహారం?**

చంద్రబాబు వ్యూహాలతో రేవంత్ ఇక చంద్రబాబు వ్యూహాలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిదానంగా చెక్ పెడుతున్నారు. తమ్ముడు తమ్ముడే పేకాట పేకాటే అన్నట్టు రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న వారి పైన, పెట్టుబడులు పెట్టే వారి పైన బాగా ఫోకస్ చేస్తున్న రేవంత్ రెడ్డి ఎట్టి పరిస్థితులలోనూ వారి దృష్టి ఏపీ పైకి మారకుండా జాగ్రత్తలు పడుతున్నారు.

**కమ్మ గ్లోబల్ సమ్మెట్ లో రేవంత్ కీలక కామెంట్స్**

తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ఆర్థికపురిపుష్టి కోసం లోక్ సభ ఎన్నికల సమయంలో ప్రధాని మోదీని మెచ్చుకున్న రేవంత్ రెడ్డి నిన్నటికి నిన్న కమ్మ గ్లోబల్ సమ్మెట్ లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కమ్మ సామాజిక వర్గం వారంతా తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని రేవంత్ రెడ్డి చెప్పారు

**వారిని పొగడ్తలతో ముంచెత్తటం వెనుక రేవంత్ పక్కా వ్యూహం?**

కమ్మ సామాజిక వర్గం వారికి

మిగతా 2లో..

## మోడీ ప్రభుత్వంలో దేశంలో అనేక మార్పులు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అధికారంతో, ఎన్నికలతో సంబంధం లేకుండా పార్టీ సంస్థాగతంగా ముందుకెళ్లే పార్టీ బీజేపీ మాత్రమేనని తెలిపారు. సిద్ధాంతపరంగా, కార్యకర్తల ఆధారంగా, ప్రజాస్వామ్యయుతంగా నడుచుకునే పార్టీ బీజేపీ అని అన్నారు. నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఘనత నరేంద్ర మోడీదని కొనియాడారు. మోడీ ప్రభుత్వంలో దేశంలో అభివృద్ధి పరంగా అనేక మార్పులొచ్చాయని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో దేశ వ్యతిరేక శక్తులు బీజేపీకి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాలు, అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని దుయ్యబట్టారు. అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించాలని కుట్ర చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కిషన్ రెడ్డి

మిగతా 2లో..

## కాళేశ్వరంపై ఉత్తమ్‌ది పాతపాటే..

**అవగాహన రాహిత్యాన్ని బయటపెట్టుకున్నారు**

**మేడిగడ్డ పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ విఫలమైంది**

**మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు**



కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పాతపాటే పాడారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉత్తమ్ అవాకులు చెవాకులు పేలి.. తన అవగాహన రాహిత్యాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని విమర్శించారు. మేడిగడ్డ పునాదిని బలపరిచేందుకు అన్ని చర్యలు తీసుకున్నం అంటూనే మేడిగడ్డ వద్ద మట్టి పరీక్షలు

మిగతా 2లో..

## చంద్రబాబు మాస్టర్ ప్లాన్‌కు
# రేవంత్ రెడ్డి చెక్!!

మొదటిపేజీ తరువాయి..

కష్టపడే తత్వం ఉంటుందని, నలుగురికి పెట్టాలన్న మైండ్ సెట్ వారికి ఉంటుందని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కమ్మ సామాజిక వర్గానికి చెందిన పెట్టుబడిదారులను ఆకట్టుకునేలా ఉన్నాయి.

కమ్మ సామాజిక వర్గాన్ని పొగుడుతూ తెలంగాణలో వారి పెట్టుబడులు కొనసాగించాలని కోరుతున్న రేవంత్ రెడ్డి ప్రస్తుతంచంద్రబాబు పాలనలోని ఏపీ పైన మళ్లీ పెట్టుబడిదారుల దృష్టి మరలకుండా ప్రయత్నం చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో కమ్మ సామాజిక వర్గం మొత్తం ఫిదా?**

చంద్రబాబుఅమరావతిలోపెట్టుబడులు పెట్టాలని, పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్న వేళ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బాబు వ్యూహాలకు చెక్ పెడుతున్నారు. హైదరాబాద్ పారిశ్రామికంగా ఇప్పటికే దూసుకు వెళుతుంది కాబట్టి ఇక్కడ పెట్టుబడులు పెడితే మంచిది అన్న ఆలోచన వారికి వచ్చేలా వారికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్టు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆ సామాజిక వర్గంలోని అన్ని రంగాల వారిని ఆకట్టుకుంటున్నాయి.

**రేవంత్ ఇచ్చినషాక్ కుచంద్రబాబు ఏం చేస్తారో?నన్న ఆసక్తి?**

హైదరాబాద్ వేదికగాఫార్మాఇండస్ట్రీ, సాఫ్ట్వేర్ ఇండస్ట్రీ,సినీ ఇండస్ట్రీ ఇలా అన్ని రంగాలలోనూ సీమాంధ్రులు పెట్టుబడులు పెట్టారు. వారిని కాపాడుకునే పనిలో ఉన్న రేవంత్ రెడ్డి చంద్రబాబు ప్లాన్ కు చెక్ పెట్టే వ్యూహంలో ఉన్నారు. మరి శిష్యుడి ప్లాన్ తో షాక్ తిన్న చంద్రబాబు ఆ సామాజికవర్గం ప్రసన్నం కోసం ఏం చేస్తారో? తెలియాల్సి ఉంది.

# మోడీ ప్రభుత్వంలో దేశంలో అనేక మార్పులు

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. జమ్మూ కశ్మీర్లో దేశ వ్యతిరేక శక్తులను పెంచిపోషించేందుకు వీలుగా ఉన్న ఆర్టికల్ 370ని తొలగించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసి, బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు హక్కులు కల్పించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీదని ప్రశంసించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు కూడా సాధించలేదు.. కానీ, రాహుల్ ప్రధానమంత్రి అయినట్లు ఊహాగానాల్లో తేలిపోయారని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోయి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీని దేశ రాజకీయాల్లో మొదటిసారిగా చూస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన అసహనంతో పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అబద్ధాలు, తప్పుడు ఆరోపణలతో విషం చిమ్మారని వ్యాఖ్యానించారు. దేశాన్ని చీల్చడం, దేశ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహం కల్పించడమే కాంగ్రెస్ ఉద్దేశమని మండిపడ్డారు. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలోకి దిగలేదు.. కానీ, బిజెపిపై మెజారిటీ సాధించిందని కిషన్ రెడ్డి తెలిపారు. అందుకు కారణం మజ్లిస్ పార్టీతో కుమ్మక్కవ్వడమేనని ఆరోపించారు. మతోన్మాద శక్తులు ఏకమై బీజేపీని ఓడించే ప్రయత్నం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసేది కాంగ్రెస్ పార్టీ.. కాని, బీజేపీకి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేసింది మజ్లిస్ పార్టీ అని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉగ్రవాదం, కుటుంబ పాలన, అవినీతి పెరిగిపోతుందని దేశ ప్రజలు గ్రహించారన్నారు.

ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో అణచివేసిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో హైదరాబాద్లో బాంబుపేలుళ్లతో ప్రజలు వణికిపోయారని తెలిపారు.

రానున్న పార్లమెంటు సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం మరోసారి బయటపడుతుందని చెప్పారు. లోక్ సభ జరగకుండా అడ్డుపడటం.. రాజ్యాంగం గురించి అబద్ధాలు ప్రచారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యవహరించేందుకు సిద్ధమైంది.. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కిషన్ రెడ్డి కోరారు.

# జీవితంఅంటేబ్రతుకుపైఅవగాహన కలిగి ఉండటమే!

## గురువులగురించి గురుసద్గురువు జగ్గీవాసుదేవ్ సందేశంలోఅన్నారు
## మానవుడికి జీవిత పరమార్థాన్ని గుర్తుచేసి మేల్కొల్పడమేనన్నారు

ప్రత్యేక ప్రతినిధి ప్రజాజ్యోతి

వ్యాసపౌర్ణమిసందర్భంగా గురువుల గురించి సద్గురువు ఒక సందేశాన్ని ఇచ్చారు. ఈరోజు గురువు పాత్ర ఏమిటి? అనేదానికి ఒక అర్థాన్ని వివరించారు. ఒక గురువుగా తన పాత్ర ప్రజలకుసాంత్వన కలిగించడం కాదనిఅన్నారు.తాను ప్రజలలో ఉన్న అత్యున్నత శక్తిని మేల్కొల్పడానికి ఇక్కడ ఉన్నానన్నారు. ఆధ్యాత్మిక శాస్త్ర ముఖ్యఉద్దేశ్యం ఏమిటంటే! మానవుడికి జీవిత పరమార్థాన్ని గుర్తు చేసి మేల్కొల్పడమే అన్నారు. తద్వారా అతను శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా సంపూర్ణమైన జానాన్ని కలిగి ఉంటాడన్నారు. ఒక వ్యక్తి తన జీవితంలో బ్రతికేందుకు ఎంత ఎక్కువ కష్టపడుతూ ముందుకు సాగుతూ ఉంటాడో అంత లోతుగా జీవిత సారాన్ని తెలుసుకోగలుగుతారన్నారు. ఆధ్యాత్మికం అంటే జీవితాన్ని అనుభవించడమే తప్ప వదిలేయడం కాదన్నారు.

తనను తాను నచ్చిన పని చేస్తూ జీవితాన్ని అనుభవించాలని చెబుతున్నారు. అయితే ఈ ప్రయాణంలో ప్రజలు మమేకం అవడం అంత సులభం కాదని, ఇలా బ్రతికేందుకు భయపడుతూ ఉంటారన్నారు. ఆ భయాన్ని తొలగించేందకు గురువు అవసరం అని వివరించారు.తాను నిరంతరం అనేక మంది భక్తులతోసత్సంబంధాలు కలిగి ఉంటానని అన్నారు.అదే క్రమంలో తన భక్తులు తనతో పాటు ప్రకృతితో అనుసంధానంకావల్సి ఉంటుందని అన్నారు.

నడుస్తున్న భూమితోపాటూ చూడ గలిగే, స్పర్శించగలిగే, వాసన చూడ గలిగే వాటిపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలనిఅన్నారు. అప్పుడే జీవితం అంటే భయాన్ని తొలగి చిక్కుల్లో పడతామనేభావనతొలిగిపోతుందని అన్నారు. ప్రతి వ్యక్తికిభయంఅనేది సహజమైన స్థితి కాదన్నారు. అవగాహన లేకపోవడం వల్ల కలిగే ఒక భావన అని వివరించారు. దానిపై ఒక నిర్ధిష్టమైన అవగాహన వస్తే భయం అసలు ఉండదని స్పష్టం చేశారు. జీవితం కూడా అలాగేనని, అవగాహన లేకపోవడం వల్ల భయం కలుగుతుందే తప్ప అపరిమితమైన అవగాహనపెంచుకుంటే యథార్థాన్ని అర్థం చేసుకోగలరని, తద్వారా భయాన్ని పారదోలచ్చన్నారు. ఈ శక్తిని పెంపొందించుకోవడం కోసం యోగా శాస్త్రంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉదాహరణకు శివుడిని మనం ఆదియోగిగా చూస్తామని తెలిపారు. అంటే తొలిగురువు అని అర్థం. ఆయన తెలిపినవిధంగా జీవితాన్ని అందంగా సుందరంగా నిర్మించుకోవాలన్నారు. ఆయనే జీవిత పరమార్థాన్ని అందజేసేందుకు ఏకైన మార్గమని తెలిపారు.



# కాళేశ్వరంపై ఉత్తమ్‌ది పాతపాటే..

మొదటిపేజీ తరువాయి..

సాధ్యపడలేదనడం ఉత్తమ్ తెలివితక్కువ తనానికినిదర్శనమంటూ ధ్వజమెత్తారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ గతేడాది అక్టోబర్ చివరలో హడావుడిగా నివేదిక ఇచ్చిందని.. వండివార్చిన రాజకీయ నివేదికపై ఆనాడే విమర్శలు వెల్లువెత్తాయని గుర్తు చేశారు. ఎలాంటి పరిశీలనలు జరుపకుండా, ఎలాంటి భూభౌతిక పరీక్షలు చేయకుండా, తెలంగాణ ఇంజినీర్లతో ఏం చర్చించకుండానే ఇలా నిర్ధారణకు రావడం ఓ సంస్థ చేయాల్సిన పనికాదన్నారు. కేంద్రంలోని పాలకపక్షానికి లబ్ధి చేకూర్చేలా నివేదిక ఇచ్చిందంటూ విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజ్ రక్షణకు ఎన్‌డీఏఎస్ సలహా కోరామని, సలహాలు కోరినా ఎన్‌డీఎస్‌ఏ స్పందించలేదని స్పష్టం చేశారు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నా నదిగర్భంలో జరిగే మార్పుల కారణంగా ఈ ఘటన జరిగి ఉంటుందని ఎన్‌డీఎస్‌ఏ నివేదికలో పేర్కొనడం గర్హనీయమన్నారు. గత ప్రభుత్వంపై, తెలంగాణ ఇంజినీర్లపై బురద జల్లే ప్రయత్నమే తప్ప.. బ్యారేజీ పునరుద్ధరణకు నిర్మాణాత్మక సూచనలు చేయడంలో ఎన్‌డీఎస్‌ఏ దారుణంగా విఫలమైందన్నారు. వరదలు రాకముందే రక్షణ చర్యలు తీసుకోవాల్సిందని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక కోసం ప్రభుత్వ సహాయాన్ని వృథా చేసిందని విమర్శించారు. తుమ్మిడిహట్టి వద్ద కొత్తగా ప్రాజెక్టు కడుతామని ఉత్తమ్ చెబుతున్నారన్నారు. సంతోషమే.. అయినా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఏ ఎత్తున ప్రాజెక్టు కడతారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తుమ్మిడిహట్టిపై మహారాష్ట్ర సీఎం లేఖ రాశారని.. **2013**లో కాంగ్రెస్ సీఎం చవాన్ రాసిన లేఖను ఉత్తమ్ చదవాని సూచించారు. తుమ్ముడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం గతంలోనే **148** మీటర్ల ఎత్తు దగ్గర బ్యారేజి నిర్మించేందుకు అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించామని.. మహారాష్ట్ర సర్కారు చారిత్రాత్మక ఒప్పందంపై సంతకం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పందం ప్రకారం **148** మీటర్ల వరకు కడుతుందా? **152** మీటర్ల వరకు కడతారా? అన్నది ఉత్తమ్ స్పష్టం చేయాలన్నారు. **152** మీటర్ల వద్ద బ్యారేజీ కట్టాలంటే మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిందేనని.. ఆ తర్వాతే బ్యారేజీ పనులను ప్రారంభించాలని కోరుతున్నానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు హడావుడిగా ప్రారంభించామనడం వాళ్ల వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడమే తప్ప మరోటి కాదన్నారు. ప్రాజెక్టుపై ఉత్తమ్ అవగాహన లేకుండా మాట్లాడారని.. రూ.లక్షకోట్ల ప్రజాధనం వెచ్చి నిర్మించారంటూ ఉత్తమ్ పాతపాటే పదారన్నారు. ఐదేళ్లలో కాళేశ్వరంలో పంప్ అయిన నీళ్లు **65** టీఎంసీలు మాత్రమేనని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు.



# తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర ప్రభుత్వం నడపాల్సి వస్తుంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొస్తాతీరంలో రూ0వేల కోట్లతో పెట్రో కెమికల్ ప్రాజెక్టుకు క్లియరెన్స్ వచ్చినట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎం చంద్రబాబు నాయుడు కొంత మేరకు నిధుల కేటాయింపులు చేసుకుంటున్నట్లు తెలుస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రెండు జాతీయ పార్టీల నుంచి బీజేపీ 8, కాంగ్రెస్ 8, ఎంఐఎం 1పార్లమెంట్ స్థానాలు గెలిచాయి. ఈ నేపథ్యంలో ఆయా ఎంపీలు రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ ఎంపీలుగా తాము ఉన్నప్పుడు చాలా అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తి రాష్ట్రానికి రావాల్సినవి సాధించుకున్నామని పేర్కొన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు గత 15 రోజుల నుంచి కేంద్రానికి ఎలాంటి వినతిపత్రాలు ఇవ్వలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ఒక రోజు మాత్రమే సమయం ఉంది. బీజేపీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటెల రాజేందర్, డీకే. అరుణ నేడు, రేపు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్ట్‌ల విషయంలో కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు.

## మద్దతు ధర చట్టంపై పార్లమెంటులో చర్చించాలని యంపి డాక్టర్ మల్లు రవికి ఎస్కేయం వినతి



మిరుదొడ్డి ప్రజాజ్యోతి :పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పి) సి2 ప్లస్ 50 శాతం ప్రాతిపదికన ఇచ్చేందుకు చట్టబద్ధత కల్పించాలని, పంటలను గ్యారెంటీగా సేకరించాలని, కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని నాగర్కర్నూల్ యంపి డాక్టర్ మల్లు రవిని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కెఎం) రాష్ట్ర కన్వీనర్ పశ్యపద్మ, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ లు ఆయన నివాసంలో కలిసి ఆదివారం వినతిపత్రాన్ని అందజేసి చర్చించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ హామిల పై పార్లమెంటు లో నిలదిస్తామని యంపి డాక్టర్ మల్లు రవి హామి ఇచ్చారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ..రైతాంగ సమస్యలపై పార్లమెంట్ లో మాట్లాడాలని కోరారు. అన్ని పంటలకు గ్యారెంటీ సేకరణతో సి2ప్లస్50 శాతంతో కూడిన ఎంఎస్పి చట్టబద్ధంగా హామీ ఇవ్వాలి. రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణభారం నుండి విముక్తి కల్పించి రైతు ఆత్మహత్యలకు ముగింపు పలకడానికి సమగ్ర రుణమాఫీ చేయాలి. విద్యుత్ రంగం ప్రైవేటీకరణ ప్రిపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని ప్రభుత్వ రంగం కింద అన్ని పంటలకు, పశుపోషణకు సమగ్ర బీమా కవరేజీ ఇవ్వాలని కోరారు. రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల పిఎంఎఫ్బివై పథకాన్ని సవరణ చేయాలని డిమాండ్ చేశారు.రైతులు, వ్యవసాయ కార్మికులందరికీ నెలకు రూ.10 వేలు చొప్పున పెన్షన్ ఇవ్వాలన్నారు. భూసేకరణ, పునరావాస చట్టం-2013ను అమలు చేసి, దేశం అంతటా ప్రతి సంవత్సరం భూమి మార్కెట్ రేటును సవరించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగం ప్రాజెక్టుల కోసం అక్రమంగా సేకరించడం వల్ల భూమిని కోల్పోయిన వారందరికీ తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.బుల్డోజర్ రాజ్‌కు ముగింపు పలకాలని, ముందస్తు పునరావాస ఏర్పాట్లు చేయకుండా మురికివాడల, నివాసాల కూల్చివేతను ఆపాలన్నారు. వ్యవసాయంలో కార్పొరేటీకరణ ఆపి,. వ్యవసాయ ఉత్పత్తి, వాణిజ్యంలో బహుళజాతి కంపెనీలు వద్దని, వ్యవసాయంపై డబ్ల్యుటిఒ ఒప్పందం నుండి ఇండియా బయటకు రావాలని కొరారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, విద్యుత్, నీటిపారుదల, పెట్రోలియం ఉత్పత్తులు, యంత్రాలు, ట్రాక్టర్లు వంటి వ్యవసాయ ఇన్పుట్‌లపై జిఎస్టి ఆపాలన్నారు.. రాజ్యాంగంలోని సమాఖ్య సూత్రాల ప్రకారం పన్ను విధించే రాష్ట్ర ప్రభుత్వాల హక్కును నిర్ధారించడానికి జిఎస్టి చట్టాన్ని సవరించాలన్నారు. జిడిపిలో తగిన వాటాతో వ్యవసాయం కోసం ప్రత్యేక కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని,కేంద్ర ప్రభుత్వంలో సహకార మంత్రిత్వశాఖను రద్దు చేయాలని, రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా సహకారాన్ని రాష్ట్ర అంశంగా ఉంచాలన్నారు. ఉత్పత్తి వర్గాల్కైన రైతులు, కార్మికుల ఖర్చుతో కార్పొరేట్ వర్గ ప్రయోజనాల కోసం అధికార కేంద్రీకరణను ప్రోత్సహించే బదులు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు మద్దతు ఇవ్వాలన్నారు. వన్యప్రాణుల ముప్పు కోసం శాశ్వత పరిష్కారాన్ని నిర్ధారించాలని, ప్రాణ నష్టానికి పరిహారంగా రూ.1 కోటి, పంటలు, పశువుల నష్టానికి తగిన పరిహారం అందించాలని,లఖింపూర్ ఖేరీ అమరవీరులతో సహా చారిత్రాత్మక రైతుల పోరాట అమరవీరుల కుటుంబాలకు పరిహారం అందించాలన్నారు. రైతుల పోరాటానికి సంబంధించిన అన్ని కేసులనూ ఉపసంహరించుకోవాలన్నారు. 736 మంది రైతు అమరవీరుల స్మారకార్థం సింగు, టిక్రీ సరిహద్దుల్లో అమరవీరుల స్మారకాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

- 37,500 రూపాయలు స్వాధీనం - 6 మొబైల్ ఫోన్లు,రెండు కార్లు సీజ్





ప్రజా జ్యోతి సిద్ధిపేట కొండపాక / కుకునూరు పల్లి : పేకాట శిబిరంపై దాడి చేసి ఆదివారం ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు తోగుట సీఐ లతీఫ్, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మంగోల్ గ్రామంలో యెల్లు శ్రీనివాస్ రెడ్డి ఇంటిలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి ఇంటిపై రైడ్ చేసి అదే గ్రామానికి చెందిన ఎస్.డి షాహిద్, ఎస్ డి అబేద్, యెల్లు నారాయణరెడ్డి, లగిశెట్టి రవీందర్, దాసరి బాబు, ముషం నాగరాజులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 37,500 రూపాయల నగదు, 6 మొబైల్ ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా తొగుట సిఐ లతీఫ్ మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## అపూర్వ కలయిక.. ముప్పై ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులు

- ఆత్మీయ సమ్మేళనానికి వేదికగా వణం రిసార్ట్



మెదక్ ప్రజాజ్యోతి :చిన్ననాటి జ్ఞాపకాలు, చిలిపి చేష్టలు, కల్మషం లేని స్నేహం ముప్పై ఏళ్ల ఎడబాటు తరువాత ఒక్కటైంది. పదో తరగతిలో విడిపోయిన బాల్య మిత్రుల అపూర్వ కలయికకు వనం రిసార్ట్ వేదిక అయింది. మెదక్ పట్టణంలోని వెస్లీ స్కూల్, న్యూ హైస్కూల్, బాయ్స్ హై స్కూళ్ళలో 1993-94 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం మెదక్ జిల్లా తూప్రాన్ సమీపంలోని వనం రిసార్ట్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 30 ఏళ్ల కిందట విడిపోయి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒక చోటకు చేరుకొని చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఒకరి నొకరు ఆత్మీయ పలకరింపులు చేసుకుని కుటుంబ పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైనవని, ఆనాటి అనుభూతులు మర్చిపోలేనివని పలువురు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో నర్సింహా చారి, రాజశేఖర్, శ్రీ సంగమేశ్వర్, మధుసూదన్, పూల మల్లేష్, జగదీష్, నోముల శ్రీకాంత్, షాహేద్, ప్రదీప్, రఘు, నర్సింలు, విజయ్, వెంకట్ నారాయణ, - బిక్షపతి, మోహన్, అశోక్, రమేష్, శంకర్, మురళి, అక్బర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మొగుళ్ళ రాజిరెడ్డి జన్మదిన వేడుకలు



చేర్యాల(ప్రజాజ్యోతి): చేర్యాల ప్రాంత ప్రజలకు అండగా ఉంటా సమస్యలను సి ఎం వద్దకు తీసుకెళ్లి పరిష్కరిస్తానని టి పి సిసి అధికార ప్రతినిధి మొగుళ్ళ రాజిరెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పి ఎం ఆర్ గార్డెన్ లో ఆయన జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తల మధ్య రాజిరెడ్డి కేక్ ను కట్ చేశారు. సి ఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న దాని, ఒకే సారి 2లక్షల రుణ మాఫీ చేసి రైతు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తికి ప్రజలు అందగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న యువసేన నాయకులు మద్దూర్ నుండి బండి శ్రీనివాస్ గౌడ్ , మరియు బెక్కల్ నుండి బాలరాజు మరియు బచ్చన్నపేట మండలం నుండి రమేష్ పరుశరాములు మరియు విద్యాకర్ కొమురవెల్లి నుండి ఐనాపూర్ శ్రీధర్,చేర్యాల నుండి కొమ్ము నర్సింగరావు ,భాస్కర్ రెడ్డి, ఉడుముల బాల్ రెడ్డిమరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రముల్ల సుధాకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వేముల సత్యనారాయణ రెడ్డి మరియు , కంచే రాములు పాల్గొన్నారు.

## ఫలాంబరీ దేవిగా వనదుర్గమ్మ



పాపన్నపేట, జూలై 21(ప్రజాజ్యోతి): భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం,ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. ఆషాఢమాసం మూడవ ఆదివారం పురస్కరించుకొని దుర్గమ్మ తల్లి ఫలాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.అర్చకులు పార్థివశర్మ ప్రత్యేక పూజలు చేశారు.ఆపిల్, నారింజ, అరటి, దానిమ్మ, ద్రాక్ష,పనస, పుచ్చకాయ, అనాస ,డ్రాగన్ ఫ్రూట్ వివిధ రకాల పండ్లతో మాతను సుందరంగా అలంకరించారు. వేకువ జాము నుండి భక్తులు సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తలానీలాలు, ఓడిబియ్యం పలు మొక్కులు చెల్లించారు. దీవించమ్మా.. వనదుర్గమ్మా తల్లి అని వేడుకున్నారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 21: శివంపేట మండల కేంద్ర పరిధిలోని రెడ్యా తాండ గ్రామపంచాయతీ వెంకయ్య తాండాకు చెందిన పాండు పాడి గేదే విద్యుదాఘాతంతో మృతి చెందింది.ఆదివారం రోజున పాడి గేదె మేత మేస్తూ విద్యుత్ స్తంభానికి తాకింది.స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందింది.పాడి గేదే మృతితో నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

# ప్రధాన రహదారిపై గుర్రాన్ని ఢీ కొట్టిన కారు

అనంతరం రెండు కార్లు ఢీ – పలువురికి తీవ్ర గాయాలు









**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 21** నర్సాపూర్ మెదక్ ప్రధాన రహదారిపై కారు గుర్రాన్ని ఢీ కొట్టి తదుపరి రెండు కార్లను ఢీకొట్టడంతో పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి సమీపానగల పెద్ద కల్వర్టుపై ఆదివారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే కౌడిపల్లి నుండి గుర్రం నర్సాపూర్ వైపు వెళ్తుండగా హైదరాబాద్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న కారు గుర్రాన్ని ఢీ కొట్టి మెదక్ నుండి హైదరాబాద్ వెళుతున్న రెండు కార్లను ఢీకొట్టడంతో హైదరాబాద్ నుండి మెదక్ వైపు వెళ్తున్న కారులో ప్రయాణం చేస్తున్న హసీనా బేగం అబ్దుల్ ఆసిఫ్ ఇర్ఫాన్ సోయాబులకు కాళ్లు విరిగి పలువురికి తీవ్ర గాయాలయ్యాయి గుర్రం యజమాని మల్లేశం మరియు గుర్రానికి కాళ్లు ఇరిగాయి తీవ్ర గాయాలైన క్షతగాత్రులను ప్రజలు నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 108 సహాయంతో పంపించారు.

# గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ గురుపీఠంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు

– గురు పీఠం వ్యవస్థాపకులు జిన్నారం శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 21బీ** శివ్వంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీ గురుపీఠంలో గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో, ఆలయ ట్రస్టు సభ్యుల పర్యవేక్షణలో శ్రీ బగలాముఖి శక్తిపీఠ అమ్మవారి ఉ పాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో దత్తాత్రేయ సాయినాదునికి అభిషేకాలు, హారతి,ప్రత్యేక విశిష్ట పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శివంపేట మండల వివిధ గ్రామాలకు చెందిన భక్తులు ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని దత్తాత్రేయ,సాయినాధుని దర్శించుకొని వారి కృపకు పాత్రులై ప్రసాదాలు స్వీకరించి అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ చైర్మన్ పెద్దగౌని శివకుమార్ గౌడ్ ప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరిగింది. అలాగే మండలంలోని వికలాంగులకు,గురు పౌర్ణమి సందర్భంగా గురు పీఠ వ్యవస్థాపకులు జిన్నారం శివకుమార్ గౌడ్ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

# రాజారాం తండాలో ఘనంగా బోనాల పండుగ



**కంగ్టి , జులై 21 (ప్రజాజ్యోతి)** కంగ్టి మండల పరిధిలోని రాజారాం తండా వాసులు ఆదివారం జగదాంబ భవాని మాత కు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పండుగను తమ గ్రామ తాండ ప్రజలు పాడిపంటను సమృద్ధి తో పండాలని ఆకాంక్షిస్తూ భవాని మాతను వేడుకుంటారు. ఈ సందర్భంగా వాసులు ప్రత్యేక దుస్తులతో ఆలంకరించి చిన్న పెద్ద తేడా లేకుండా వస్త్రధారణలతో గురు పౌర్ణమి సందర్భంగా నిండు బోనాలతో వచ్చి తమ మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం పూజారి శ్యామ్ రావు మహారాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే బోనాలు పండుగ సమయంలో చిన్న పెద్ద తేడా లేకుండా కలిసికట్టు పాల్గొని తమ మొక్కలు చెల్లించుకుంటారని అన్నారు. ఆయన వెంట గ్రామ పెద్దలు కారబరి తాజా మాజీ సర్పంచ్లు ఖీరు నాయక్, పరుశురాం, ఎంపీటీసీ గంగారం, డీలర్ రవీందర్, ధూమ్ సింగ్, బాబు సింగ్, రామ్ కిషన్, జయరాం బి, రాములు, గోపాల్ మిత్ర, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘన సన్మానం



**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 21బీ** శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ గుద్దేటి ఆంజనేయులు ను గురు పౌర్ణమి సందర్భంగా బెంగళూరు కి ఆహ్వానించడం జరిగింది, వారికి రైల్వే స్టేషన్ నుంచి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది, అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా బెంగళూరు స్టేట్ అధ్యక్షులు ఆంజనేయులు ను సన్మానించి ప్రత్యేక షీల్డు అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో స్టేట్ పెయింటర్స్ పాల్గొన్నారు.

# పత్తికి ప్రాణం..వరికి శ్రీకారం

– వరుస వానలతో పంటలకు జీవం

– ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు





**జగదేవపూర్, జులై21(ప్రజాజ్యోతి):** గత నాలుగైదు రోజుల నుండి వరుసగా వర్షం కురవడం వల్ల గ్రామాల్లో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ముందుగానే నైరుతి పలకరించి పంట దశలో వానల జాడ లేకుండా పోయింది. రోహిణికి ముందు వానలు రావడం వల్ల జిల్లాలో చాలా గ్రామాల్లో రైతులు పత్తి విత్తనాలు నాటారు. తర్వాత వానలు ముఖం చాటేయడంతో వేసిన పత్తి పంటలు ఆరిపోయే దశకు చేరుకున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్న క్రమంలో వరుణుడు కరుణించారు సుమారు నాలుబై ఐదు రోజులకు వరుణుడు కరుణ చూపారు. దీంతో జిల్లాలో పత్తి పంటకు ప్రాణం పోసినట్లుగా..వరి సాగుకు శ్రీ కారం చుట్టినట్లుగా అయింది. జిల్లాలో ఈయేడు ఖరీఫ్ సీజన్ లో పత్తి వరి మొక్కజొన్న సుమారు ఐదు లక్షల వరకు పంటలను సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పత్తి పంట రెండు లక్షలకు పైగా, వరి మూడు లక్షల వరకు సాగు అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. విరామం లేకుండా వర్షం కురవడం వలన పత్తి సాగు చేసిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముందు పత్తి సాగు చేసిన రైతులు పంటలు చేతికందే సమయంలో చినుకు లేక పంట చేతికి అందుతుందో లేదో నేపథ్యంలో వర్షం రావడం వలన పత్తికి జీవం పోసినట్లు అయింది. అలాగే ఆలస్యంగా విత్తిన పత్తి పంట వర్షంతో మొలక రావడం జరుగుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వానాకాలం నారు పోసినప్పటికీ సకాలంలో వర్షం రాకపోవడం వల్ల నారు పెరిగి ముదురు దశకు చేరుకుంది. ఈ క్రమంలో వర్షం కురవడం వల్ల గ్రామాల్లో వరి సాగు పనులు ఊపందుకున్నాయి. గత వారం ఐదు రోజుల నుండి గ్రామాల్లో బురద దున్నకాలు, నాట్లు వేసే పనులు సాగుతున్నాయి. వర్షం సైతం లెక్కచేయకుండా వరి నాట్లు వేయడంలో అన్నదాతలు నిమగ్నమయ్యారు. మహిళలు కవర్లు కప్పుకుని నాట్లు వేస్తున్నారు. ఇప్పటికే అదను దాటడం వల్ల వరి సాగు పనులు జోరందుకున్నాయి. జిల్లాలో ఇప్పటికీ మోస్తరు వర్షాలు ఉండడం, భారీ వర్షాలయ లేకపోవడం వల్ల వ్యవసాయ పనులు కొనసాగుతున్నాయి. అలాగే ఇప్పటికీ వాగులు వంకలు, చెరువు కుంటలకు జలకళ రాలేదని, ఇలాగే కురిస్తే చెరువు కుంటలు నిండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఏదీ ఏమైనా వర్షం వల్ల జిల్లాలో వరి సాగు పనులు ఊపందుకున్నాయి.

# మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆదివారం ఉదయం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ప్రాంగణంలో మార్నింగ్ వాక్ లో పాల్గొని వాకర్స్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాకర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మార్క పద్మ, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు కలియుముద్దీన్, చిన్నప్ప, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపికృష్ణ, సాంబమూర్తి, రాజిరెడ్డి, ఎర్ర మహేందర్, వంశీ తదితరులు పాల్గొన్నారు

# నేడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

**నాగర్ కర్నూల్(ప్రజా జ్యోతి) జులై 21:** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరిస్తున్నట్లు గీత కార్మిక సంఘం నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లయ్య గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్యేలు మహేష్ కుమార్ గౌడ, ఎమ్మెల్యేలు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి,వంశీకృష్ణ కసిరెడ్డి నారాయ-ణరెడ్డి,తో పాటు మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్,ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,స్వామి గౌడ్ తదితరులు పాల్గొంటారని అనంతరం సాయి గార్డెన్ లో సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సూసైడ్ నోట్ రాసి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**అచ్చంపేట జూలై 21 ( ప్రజాజ్యోతి ):** హైదరాబాద్ – చైతన్యపురి పిఎస్ పరిధిలో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం చేదురు బావి తాండకు చెందిన వేణు శ్రీ అనే యువతీ శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుంది. అయితే ఆ యువతి తన హాస్టల్ గదిలో సూసైడ్ నోట్ రాసి ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకుంది... స్నేహితులు గమనించి ఆస్పత్రికి తరలించారు. కళాశాల యజమాన్యం వేధింపులతోనే తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిందని తల్లిదండ్రులు ఆరోపించారు. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## చండీయాగంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుడు నాగం శశిధర్ రెడ్డి





**నాగర్ కర్నూల్ – ప్రజా జ్యోతి 21 జూలై :** లిలినాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఆయుధ చండీ అతి రుద్రయాగంలో టిఆర్ఎస్ నాయకుడు నాగం శశిధర్ రెడ్డి,డాక్టర్ మీరా దంపతులు పాల్గొని నాగర్ కర్నూల్ జిల్లా ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,అష్ట ఐశ్వర్యాలు కలగాలని కోరుతూ స్వామి స్వరూపానంద ఆశీస్సులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వ్యర్థం రవి బాలా గౌడ్ కృష్ణారెడ్డి మాజీ ఎంపీటీసీ భీమయ్య మూలాంటి వెంకటేష్ దామోదర్ రెడ్డి భీముడు తదితరులు పాల్గొన్నారు.


## సాయిబాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర జులై 21 (ప్రజా జ్యోతి)** గురు పౌర్ణమిని పురస్కరించుకొని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని సంకల్ప సిద్ధి సాయినాథ ఆలయంలో సాయిబాబాను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొత్తకోట మండలం కానాయపల్లి శివారులోని శంకర సముద్రం ద్వారా పంట కాలువలకు నీళ్లు వదిలారు. ఈ కాలువలో నీళ్లు వదలడం ద్వారా ఎనిమిది గ్రామాల రైతులకు లబ్ధి చేకూరుతుందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు.



## వాల్మీకి గుడిలో గురు పౌర్ణమి వేడుకలు

– పాల్గొన్న వాల్మీకి నాయకులు



**ప్రజా జ్యోతి :-22 చిన్నంబావి** చిన్నంబావి మండల కేంద్రం లోని వాల్మీకి గుడి లో మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు, ఆధ్వర్యం లో గురు పౌర్ణమి సందర్భంగా వాల్మీకి మహర్షి కి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి మండలం లోని వివిధ గ్రామాల వాల్మీకి సంఘం నాయకులు సుధాకర్ నాయుడు,రామకృష్ణ నాయుడు,స్వామి నాయుడు, తదితరులు, పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు

– ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బాధితుల వినతి



**ప్రజా జ్యోతి :-22 చిన్నంబావి** చిన్నంబావి మండలం పెద్దమార్ గ్రామం లో గత నాలుగు రోజుల నుండి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గ్రామానికి చెందిన ఎండి.మహబూబ్ మియా ఇల్లు కూలిపోయింది. బాధితుడు మహబూబ్ మియా మాట్లాడుతూ ఎన్నో సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఇల్లు కూలిపోవడంతో సర్వం కోల్పోయాను ప్రభుత్వం తక్షణ సహాయం చేయాలని, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి నాకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని బాధితుడు మహబూబ్ మియా తెలిపారు.

## మొక్క పంటకు ప్లాంటమైసిన్ పిచికారి చేసుకోవాలి



**నాగర్ కర్నూల్-ప్రజా జ్యోతి 21 జూలై :** లిలి ప్రస్తుతం మొక్కజొన్న పంట 30 నుంచి 40 రోజుల దశలో ఉందని ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మొక్కజొన్న లో కొన్ని హైబ్రిడ్లలో భూమిలో పదును ఎక్కువ ఉండడం వల్ల బ్యాక్టీరియా వ్యాపించే అవకాశాలుంటాయని దీనివల్ల కాండం కుళ్లి (ఎర్వినియో స్టాక్ రాట్) ఆశించే అవకాశం ఉంటుందని,దీనివల్ల మొక్క కాండం మొదలు కుళ్ళిపోయి మునిగిపోయి దుర్వాసన వస్తూ మొక్కలు వంగి పడిపోవడం జరుగుతుందని,నివారణ కోసం వెంటనే కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు మరియూ ప్లాంటామైసిన్,0.4 గ్రాములు/లీటర్ నీటిలో కలిపి మొక్క మొదలు తడపడం లేదా పిచికారి చేసుకొని పంటను రక్షించుకోవచ్చు అని వ్యవసాయ విస్తరణ అధికారి మార్కండేయులు రైతులకు సూచనలు ఇచ్చారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– ఎంపిడిఓ రమణ రావు

**ప్రజా జ్యోతి జూలై 21 చిన్నంబావి:-** చిన్నంబావి మండలం లో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ రమణ రావు, ఎంపీవో రామస్వామి, సూచించారు. రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు వున్నందున ముందు జాగ్రత్తలు పాటించాలని ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే తక్షణమే సహాయ సహకారాలు



అందించడానికి ప్రభుత్వ అధికారులు సిద్ధంగా ఉన్నారని అత్య అవసరమైతే 100 కి కాల్ చేయాలని సూచించారు. ముఖ్యంగా శిథిలావస్థలో ఉండి కూలి పోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, విధి లేని పరిస్థితులలో ఉంటే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ స్థంబాల కుదూరంగాఉండాలని, సమస్యలు ఏమైనా వుంటే ఆ శాఖ అధికారులకు తెలియజేయాలని ఎంపిడిఓ రమణారావు, ఎంపీఓ రామస్వామి ,సూచించారు.

## సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త! పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్

**పరిగి, జూలై 21 (ప్రజాజ్యోతి):** రైతు రుణమాఫీ డబ్బులు కాజేయడానికిసైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తుంటారని, అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వివిధ బ్యాంకుల లోగోలతో వాట్సాప్ గ్రూపులలో మెసేజ్లు పంపి మోసాలకు పాల్పడవచ్చని తెలిపారు.



అలాంటి మెసేజ్లకు, కాల్స్ కు స్పందించరాదని అన్నారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ నంబర్ల నుంచి అనుమానిత మెసేజ్లు వస్తే వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. పరిచయం లేని వారు చేసే వాట్సాప్ మెసేజ్లను ఓపెన్ చేయరాదని సూచించారు. తెలియని లింక్లను ఓపెన్ చేయడం ద్వారా బ్యాంక్ ఖాతా ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సెల్ ఫోన్ వినియోగదారులు బ్లూ కలర్ లింకులను, ఏపీకే ఫైళ్లను డౌన్లోడ్ చేయరాదన్నారు.

# పుట్టినరోజున- వృద్ధులకు పండ్లు పంపిణీ



బషీరాబాద్ 21 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన కోప్పూరు ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా గురు పౌర్ణమి రోజు తాండూర్ పట్టణంలో సాయిబాబా దేవాలయం నందు ఆదివారం రోజు వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంలో మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ముందు ముందుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు తన వంతుగా చేస్తానని పేర్కొన్నారు.

## రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా మువ్వ విజయ్ బాబు

– మువ్వ విజయ్ బాబుకి శుభాకాంక్షలు తెలిపిన నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



నవాబుపేట్ జూలై 21 ( ప్రజా జ్యోతి) తెలంగాణనీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ గా మువ్వ విజయ్ బాబు పదవి బాధ్యతలు చేపట్టడంతో వారిని నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్,చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయికుమార్, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి వై మహేందర్ రెడ్డి హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించిన నరేష్ రాజ్





కోడంగల్ జూలై 21 ప్రజా జ్యోతి న్యూస్:: నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ డివి. నరేష్ రాజు. గురుపూజోత్సవంలో భాగంగా ఘనంగా వ్యాస్య మహర్షి జయంతి నిర్వహించారు. గురుపూజోత్సవం పురస్కరించుకొని ఆన్ లైన్ లో ఆదివారం వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించారు .అలాగే వర్తి వెల్ నెస్ ఫౌండేషన్ వారిచే విశ్వ రత్న అవార్డు అందుకున్న నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివి. నరేష్ రాజు. ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన చదువులు అందిస్తున్న ఏకైక పాఠశాల ప్రిన్సిపాల్ అని ఈ అవార్డు అందజేశారని డివి నరేష్ రాజ్ తెలిపారు . ఈ అవార్డులు సర్టిఫికెట్లు మొమెంటోలు తల్లిదండ్రులే మొదటి గురువులు అని వారి చేత అవార్డులు అందుకొని వారి ఆశీర్వాదం తీసుకున్నారు. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, మిత్రులు ,శ్రేయోభిలాషులు, అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు భీమాకు దరఖాస్తు చేసుకోండి



కొడంగల్ జూలై 21 ప్రజా జ్యోతి న్యూస్:: కొత్తగా భూమి పట్టా పుస్తకాలు పొందిన రైతులు రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని కోడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్ తెలిపారు. పట్టా పుస్తకాలు పొందిన ఇప్పటికీ దరఖాస్తు చేసుకోలేని వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు, ఆధార్, నామిని వంటివి మార్పులు చేసుకోవాలనుకుంటే వారు దరఖాస్తులు చేసుకోవచ్చు అని సూచించారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు లు తీసుకుని ఏఈఓలను సంప్రదించాలనీ సూచించారు. దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 30 చివరి తేదీ అని తెలిపారు.

# గురువు లేని సమాజం గుడ్డి సమాజం

– గుర్రాల రాంభూపాల్ రెడ్డి



కల్వకుర్తి జూలై 21 ప్రజా జ్యోతి గురు పూర్ణిమ సందర్భంగా పట్టణ బిజెపి ఆధ్వర్యంలో పట్టణం శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో రిటైర్మెంట్ అయిన లెక్చరర్లు, ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ సందర్భంగా సన్మానం చేసి శాలువలతో సత్కరించుకోవడం జరిగింది ఈ కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న గుర్రాల రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ గురువు సమస్త మానవాళికి మేలు చేసి సమాజాన్ని ముందుకు నడిపే గొప్ప శక్తిగా వర్ణించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లెక్చరర్లు , ఉపాధ్యాయులు బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి, వివేకానంద, గన్నోజు బాబీదేవ్ ,చందు ముదిరాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏం సాధించారని సంబరాలు

– బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్



కొడంగల్ జూలై 21 ప్రజా జ్యోతి న్యూస్: ఏం సాధించారని రుణమాఫీ సంబరాలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ కొడంగల్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్ ప్రశ్నించారు. ఆదివారం ఆయన కోడంగల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రుణమాఫీ చేశామంటూ కాంగ్రెస్ సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నా రు. రబీ, ఖరీఫ్ లో చెల్లించాల్సిన రైతు భరోసా ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా? రుణమాఫీలో కోత పెట్టి.. రైతులను మోసం చేసినందుకా? పంట నష్టపరిహా రం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా? అని నిలదీశారు. గత ఎన్నికల్లో రూ.2 లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కొర్రీల మీద కొర్రీలు పెడుతూ. కొంతమందికే రుణమాఫీ చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్బిసి) లెక్కల ప్రకారం రాష్ట్రంలో రైతులు తీసుకున్న రుణాల మొత్తం రూ.64 వేల కోట్లకు పై మాటే అని అన్నారు. అందులో 10వ వంతు మాత్రమే చెల్లించి సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఖరీఫ్, రబీ సీజన్ లో రైతులకు చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టి.. ఆ డబ్బులో కొంత భాగాన్ని రుణమాఫీకి మళ్లించి.. రైతులకు మేలు చేసినట్లు ఫోజు కొడతారా? అని ప్రశ్నించారు. ఎన్నికల హామీ మేరకు రైతులకు కొత్తరుణాలు మంజూరు చేయించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రుణమాఫీ డ్రామాలు తెరపైకి తెచ్చారని మండిపడ్డారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



దోమ జూలై 21(ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామస్తుడైన కారుకొండ లక్ష్మయ్య కు ఇటీవల హార్ట్ స్ట్రోక్ రావడం తో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వెళ్ళిన లక్ష్మయ్య ను మోత్కూర్ గ్రామస్తులైన జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్ మరియు మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్,గోపాల్,షబ్బీర్, చంద్రకాంత్,రాఘవేంధర్ రెడ్డి,రాఘువేందర్,సత్యయ్య,సర్దార్,శంకర్,మొగులయ్య, నరేష్,బ్యాగరి శ్రీను,తదితరులు పరామర్శించి 10,000/- రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అదేవిధంగా లక్ష్మయ్య కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామని భరోసానివ్వడం జరిగింది.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



నందిగామ, జూలై 21(ప్రజాజ్యోతి): గురుపౌర్ణమి పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలో సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. అనంతరం వృద్ధులకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయ అధ్యక్షుడు విజయ్ కుమార్, సుధాకర్, కౌన్సిలర్ లత శ్రీశైలం గౌడ్, నేతలు చెంది తిరుపతి రెడ్డి, బాబర్ ఖాన్, విజయ్ కుమార్ రెడ్డి, బాలరాజు గౌడ్, అందే మోహన్,శ్రీశైలం,సాయి వంశీ , సీత రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మక భావనలను అలవర్చుకోవాలి..!

## - ఎంఎల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**నందిగామ, జూలై 21(ప్రజాజ్యోతి):** నందిగామ మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి పురస్కరించుకుని ఆదివారం మహబూబ్ నగర్ ఎంఎల్సీ నవీన్ కుమార్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ, జిల్లెల జనార్ధన్ రెడ్డి, విక్రమ్ శర్మ, కొమ్ము వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి..!

## - మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్



**నందిగామ, జూలై 21(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ఉన్న శ్రీ సాయి నాథుని దేవాలయం లో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తులు శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ ఊరేగింపు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంకాల శ్రీశైలం, శ్రీనివాస్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ సీజన్ 10 రేసులో పాస్కల్ వెర్లీన్ విజయం




**హైదరాబాద్, జూలై 21 (ప్రజా జ్యోతి) :** ఫార్ములా ఈ సీజన్ 10 రేసులో పాస్కల్ వెర్లీన్ విజయం సాధించినట్లు ఫార్ములా ఈ సంస్థ ప్రతినిధులు ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆదివారం చివరి రేసుకు చేరుకోవడంతో, ట్యాగ్ హ్యూయర్ పోర్స్చే యొక్క పాస్కల్ వెర్లీన్ ఈ సీజన్‌లో తన మూడవ విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా పాస్కల్ వెర్లీన్, నం. 94, ట్యాగ్ హ్యూయర్ పోర్స్ చే, మిచ్ ఎవాన్స్, నం.9, జాగ్వార్ టీ సీఎస్ రేసింగ్, సెబాస్టియన్ బ్యూమి, నం.16, ఎన్విజన్ రేసింగ్ ఫైనల్ రేసులో తమ మరింత ప్రతిభ చూపుతామని తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



**మౌలాలి, జూలై 21, (ప్రజాజ్యోతి):** ఉజ్జయని మహంకాళి అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆకాంక్షించారు. ఆదివారం ఆమె, బోనాల ఉత్సవాలు సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయని మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. భాగ్యనగరంలో బోనాల వేడుకకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ముఖ్యంగా లష్కర్ బోనాల జాతర అంటే నగరం నలుమూలల నుంచి భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందటం ఆనవాయితీగా వస్తుందన్నారు. శక్తికి స్వరూపం అమ్మవారిని, ఆమె దయతో ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర మంతటా వర్షాలు విస్తారంగా కురిసి పాడి పంటలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని తాను కోరుకున్నట్లు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయి సురేష్ గోపాల్,శ్రీకాంత్ యాదవ్, మహేష్, నరేందర్,శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలో పాల్గొన్న మాజీ మండల అధ్యక్షురాలు గుర్రపు సుశీల

**కల్హేర్.జూలై 21 (ప్రజాజ్యోతి )** నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కల్హేర్ మండల తాజా మాజీ ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య కుటుంబ సభ్యులతో కలిసి సాయి బాబాకు మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురవాలని మంచి మోతాదులో పాడిపంటలు పండాలని ఆయురారోగ్యాలుగా ఉండాలని దేశ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు కష్టంలో ఉన్న ప్రజలకు కష్టాలు తొందరగా తొలగి పోవాలని ప్రార్థించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు, భజన కీర్తనలు సాయిబాబా ఆశీర్వాద కొరకు తమ భక్తి పాటలతో వశపరచు కున్నారు పలువురు నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.



# డీఎంహెచ్ఓ ఏఓగా మహమ్మద్ షఫియుద్దీన్

## - ఏవోను సన్మానించిన డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్ రావ్, వైద్య సిబ్బంది



**చేవెళ్ల జూలై 21(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా మహమ్మద్ షఫియుద్దీన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. మొదటగా రంగారెడ్డి జిల్లాలో పనిచేసి ఇతర ప్రాంతానికి బదిలీపై వెళ్లారు. ఇదివరకు సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా విధులు నిర్వహించిన మహమ్మద్ షఫియ-ుద్దీన్ ఇటీవల బదిలీపై రంగారెడ్డి జిల్లా ఏఓ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. శనివారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావ్, సూపరిండెంట్లు వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. చేవెళ్ల స్థానికుడైన మహమ్మద్ షఫియుద్దీన్ ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్నగర్, మెదక్, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వివిధ హోదాల్లో సేవలందించారు. ప్రస్తుతం సొంత జిల్లాకు బదిలీ పై వచ్చారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ...తాను అందరికి అందుబాటులో ఉంటూ తమ విధులు అంకితభావంతో నిర్వర్తిస్తానన్నారు.

# 4వ హనుమాన్ నగర్‌లో బోనాల ఉత్సవాలు

## - నల్లపోచమ్మ బోనాలు వైభవంగా జరుపుకుందాం: మేకల మోహన్ యాదవ్



**మౌలాలి, జూలై 21, (ప్రజాజ్యోతి):** తెలంగాణా సంస్కృతిని చాటి చెప్పే బోనాల ఉత్సవాలను ఈ ఏడాది కూడా అంగరంగవైభవంగా నిర్వహించు కుందామని నల్లపోచమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడు మేకల మోహన్ యాదవ్ అన్నారు. ఆదివారం మౌలాలి హనుమాన్ నగర్ లోని నల్లపోచమ్మ దేవాలయం ఆవరణలో దేవాలయ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మల్కాజిగిరి లో బోనాలు తర్వాత వారం రోజుల వ్యవధిలో హనుమాన్ నగర్ లో బోనాల పండుగ జరుపుకోవడం ఆనవాయతీగా వస్తుందని తెలిపారు. ఆగస్ట్ 4వ తేదిన నిర్వహించబోయే బోనాల పండుగ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై చర్చించడం జరిగిందన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసు కోవాల్సిన జాగ్రత్త చర్యలు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో దేవాలయ కమిటీ సభ్యులు భిక్షపతి, సురేష్, రాజు, శ్రావణ్, క్రాంతి, జనార్ధన్, శేఖర్, సతీష్, వేణు తదితరులు పాల్గొన్నారు

# సైబరాబాద్‌లో ఇన్‌స్పెక్టర్‌ల బదిలీలు

## - సిఐ కె ప్రతాప్ లింగంకు ఉమన్ సేఫ్టీ వింగ్




**శేరిలింగంపల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఇన్‌స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ సీపీ అవినాష్ మహంతి ఆదేశాలు జారీ చేశారు.కూకట్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసులును సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు, సెంట్రలైజ్డ్ కాల్‌డాటా అనాలసిస్‌లో పనిచేస్తున్న పి.సతీష్‌ను దుండిగల్ పోలీస్ స్టేషన్‌కు, దుండిగల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ శంకరయ్యను సైబర్‌క్రైం పోలీస్ స్టేషన్‌కు, సైబరాబాద్ వీఆర్‌లో పనిచేస్తున్న కె.ప్రతాప్ లింగంను ఉమన్ సేఫ్టీ వింగ్‌కు, ఉమన్ సేఫ్టీవింగ్‌లో పనిచేస్తున్న ముత్తుయాదవ్‌ను కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు, రాజేంద్రనగర్ డీఐ చంద్ర గంగాధర్‌ను బాలానగర్ సీసీఎస్‌కు బదిలీ చేశారు.అలాగే... సీసీఎస్ బాలానగర్‌లో పనిచేస్తున్న సీహెచ్ రాజును సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌కు, సైబరాబాద్ వీఆర్‌లో పనిచేస్తున్న పి.రాజేను క్యాట్‌కు, సైబరాబాద్ వీఆర్‌లో పనిచేస్తున్న ఎస్.విజయ్‌ను రాయదుర్గం డీఐగా, సైబరాబాద్ వీఆర్‌లో పనిచేస్తున్న ఎస్.కనకయ్యను జీడిమెట్ల డీఐగా, మైలార్‌దేవ్‌పల్లి డీఐగా పనిచేస్తున్న గొల్ల తిమ్మన్నను బాచుపల్లి డీఐగా, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కటకం శ్రీనివాస్‌ను మైలార్‌దేవ్‌పల్లి డీఐగా బదిలీ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు

# ఘనంగా మాజీ ఉప సర్పంచ్ అజీజ్ జన్మదిన వేడుకలు

**(ప్రజా జ్యోతి జూలై21/తలకొండపల్లి)** వెల్జాల్ గ్రామంలో ఆదివారం నాడు తలకొండపల్లి మండల్ వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్ జన్మదిన సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేపించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, గ్రామ మాజీ ఎంపిటిసి అంబాజీ,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి,వెల్దాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్బాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు బి నర్సింలు,టి.కృష్ణ గౌడ్ , దేవేందర్,లక్ష్మణ్,మల్లేష్ , లింగం యాదవ్,పులిజాల విష్ణు జాఫర్ యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా ఆరెపల్లి అశోక్

– ఆరెపల్లి అశోక్ కు నియామక పత్రం అందజేసిన జిల్లా ఎస్సి మోర్చ అధ్యక్షులు బంటు జ్ఞానేశ్వర్



**చేవెళ్ల జులై 21(ప్రజా జ్యోతి):** చేవెళ్ల గ్రామానికి చెందిన ఆరే పల్లి అశోక్ ను రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శిగా నియమితులయ్యరు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చేవెళ్ళ ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరైయ్యరు. ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బంటు జ్ఞానేశ్వర్ ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొండ మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలన్నారు. భారతీయ జనతా పార్టీలో పని చేసే కార్యకర్తలు పార్టీకి పునాది అన్నారు. అనంతరం కార్యదర్శిగా ఎన్నికైన అశోక్ మాట్లాడుతూ... తమపై నమ్మకంతో జిల్లా కమిటీలో స్థానం కల్పించిన ఎస్సీ మోర్చా అధ్యక్షులకు నేతలకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు ప్రజా సమస్యలపై పోరాడుతూ... శక్తివంచన లేకున్నా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే రత్నం, రాష్ట్ర నాయకులు కంచర్ల ప్రకాష్, ప్రతాప్ పాల్గొన్నారు.

# వర్షాకాలం దృశ్య అధికారులు అందుబాటులో ఉండాలి

– రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి చెరువుల తలపిస్తున్న రోడ్లు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని విజయవాడ జాతీయ రహదారి చింతలకుంట నుండి మధుర నగర్ కాలనీలోకి వర్షపు నీరు రావడం వలన ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల సమస్యను పరిష్కరించేందుకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అక్కడికి వెళ్ళి సమస్యను పరివేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెండు రోజుల నుండి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షానికి చెరువులు తలపిస్తున్న రోడ్లను మెయిన్ ట్రంకులైన్లకు వర్షపు నీరును మళ్లించే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి అధికారులకు తెలియజేయడం జరిగింది ఎలాంటి సమస్యలు ఉన్న దయల్ 100 కు ఫోన్ చేసిన వెంబడే డి ఆర్ ఎఫ్ మరియు మూన్ సూన్ టీం వారు కూడా ప్రధాన సమస్యలు ఎక్కడైతే ఎదుర్కొంటారు వెంటనే అక్కడికి చేరుకొని వర్షాకాలం దృశ్య సమస్యను వెనువెంటనే పరిష్కరించే విధంగా చూడాలని అధికారులకు తెలియజేశారు.

# ఘనంగా షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం





**చేవెళ్ల జూలై 21(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 4 వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం సాయి బాబాకు పంచామృత అభిషేకాలు,అష్టోత్తర పూజలు,హారతి కార్యక్రమం నిర్వహించగా చేవెళ్ల తో పాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో సాయిబాబాను దర్శించుకున్నారు. పూజల అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పలువురిని శాలువాలతో సన్మానించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అమ్మవారికి మైలపోలు పూజతో బోనాల ఉత్సవాలకు శ్రీకారం





**హైదరాబాద్, జూలై 21 (ప్రజా జ్యోతి) :** వారం రోజుల పాటు జరిగే బోనాల ఉత్సవాల ప్రచార సామాగ్రి ఆవిష్కరణ కార్వాన్ నియోజకవర్గంలోని జియాగూడ ఇందిరానగర్ లో గల చారిత్రక నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయంలో ఆదివారం అమ్మవారికి మైలపోలు పూజలతో బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయ కమిటీ, అదిజాంబవ సంక్షేమ సంఘాల సంయుక్తాధ్వర్యంలో గోల్కొండ జగదాంబికా దేవి అమ్మవారికి ఒడిబియ్యం నింపారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి మైలపోలు పూజలు చేసి, బోనాల ఉత్సవాల వారం రోజుల వివరాలతో కూడిన బ్రోచర్లు, కరపత్రాలు, గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు టి.యాదయ్య, ఎమ్.కిషన్, ఎమ్.బాలకృష్ణ, జి.చెన్నయ్య, ఎస్.అనిల్, ఆదిజాంబవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశవ్, ప్రధానకార్యదర్శి జి.సురేష్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాల వివరాలను వివరించారు ఈనెల 22వ తేదీన గంగతెప్ప, ఈనెల 23న ఉదయం 11గంటలకు అమ్మవారి కల్యాణం, ఘటం పూజ, ఒగ్గుకథ, అన్నదానం, ఈనెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రతీరోజు అమ్మవారి ఘటాల ఊరేగింపు ఉత్సవాలు ఉంటాయన్నారు. ఈనెల 27న చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం నుంచి అమ్మవారి తొట్టెలను పోతరాజుల నృత్యవిన్యాసాల మధ్య భారీ ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 28వ తేదీ ఆదివారం తెల్లవారుజామున 4గంటలకు అమ్మవార్లకు అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలతో పాటు భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించడం జరుగుతుందని వివరించారు. ఈనెల 29న ఉదయం 10 గంటలకు అమ్మవారి తొట్టెల శాంతిపూజ, అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం నింపడంతో పాటు పూజలు, సామూహిక కుంకుమార్చన, రాత్రికి మహాహారతి, పవలింపు సేవ ఉంటాయని, ఈనెల 30వ తేదీన అమ్మవారికి మారుబోనం సమర్పణ, ప్రత్యేక పూజలు ఉంటాయని, ఈ సందర్భంగా వారం రోజుల ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో, పరిసరాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు లక్ష్మీనారాయణ, ఎమ్.వెంకటేశ్, పి.వెంకటేశ్, బర్ల యాదయ్య, రాజు, రాము, నాగరాజ్, చంద్రశేఖర్, నర్సింగ్, పంతులు నరసింహ్మాచార్యులు తదితరులు పాల్గొన్నారు. గురు–పౌర్ణమి వేడుకలు... జియాగూడ సంజయ్ నగర్లోని చారిత్రక నల్లపోచమ్మ, తుల్జాభవాని, సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో ఆదివారం గురు–పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు రావుల శ్రీనివాస్రావు, డివిఎస్ రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు. జియాగూడ మహాంకాళి వీధిలోని మహాంకాళి దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త గొడుగు అంజనేయులు ముదిరాజ్ నేతృత్వంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ఉప్పల్ భూలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు

– పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ జులై 20 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ఉప్పల్ ఓల్డ్ భరత్ నగర్ లోని భూలక్ష్మి ఆలయం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఉప్పల్ కు చెందిన ముత్యం గారి కుటుంబం సమక్షంలో కన్నయ పంతులు ఆధ్వర్యంలో భూలక్ష్మి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమం లో ముత్యంగారి బీరప్ప ,ముత్యంగారి రవి ,శ్రీనివాస్ ,ముత్యంగారి రాజు ,ముత్యంగారి కిషన్ ,గూడ భాస్కర్ ,గౌరిగ జగన్ ,గౌరిగ వెంకటేష్ ,గౌరిగ నాగేశ ,గౌరిగ మహేష్ ముత్యంగారి రాము ,లక్ష్మణ్ ,రాకేష్ ,నవీన్ ,నర్సింగ్ ,ప్రశాంత్ రెడ్డి ,రమేష్ ,పాల్గొన్నారు

# రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

– మండల వ్యవసాయ అధికారి తులసి

**చేవెళ్ల జూలై 21(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు బీమా పథకానికి 26-06-2024 వరకు కొత్తగా పట్టాదారు పాసు బుక్ వచ్చిన వారురైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో తులసి అన్నారు. ఆదివారం రైతు బీమా దరఖాస్తు గురించి ప్రకటన ద్వారా తెలియజేస్తూ.. రైతుభీమా దరఖాస్తు చేయించుకునే వారు చివరి తేది జూలై 30 2024 వరకు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ అయిన పట్టాదార్లు రైతుబీమాహాకొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు ఉండాలన్నారు. ఇందుకు



గానూ పట్టాదార్ పాసు బుక్, ఆధార్, నామినీ, దరఖాస్తు ఫారం జిరాక్స్ తీసుకొని స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. రైతు బీమా లో నామిని మరణించినచో నామిని మార్పునకు తప్పుల సవరణకు జూలై 30వ తేదీ వరకు అవకాశం ఉందని ఇదివరకే దరఖాస్తు చేసుకున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైనరైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వర్షం ధాటికి దెబ్బతిన రోడ్డుకు
# మరమ్మతులు చేయించిన బిఆర్ఎస్ నాయకులు భాస్కర్ గౌడ్



**దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రజా జ్యోతి జూలై 21:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ బండ్లగూడ ప్రధాన రహదారి గుంతలను మట్టితో పూడ్చేపించిన 5వ వార్డు కౌన్సిలర్ సురేఖ భాస్కర్ గౌడ్ భర్త కొత్త భాస్కర్ గౌడ్. బండ్లగూడ నుంచి రాజీవ్ గృహకల్ప వెళ్లే ప్రధాన రహధారి నిత్యం చేత్త లారీలు, పాఠశాలల బస్సులు, వివిధ వాహనాలు వెళుతుండడంతో రోడ్డు దెబ్బతిన్నధి. రోడ్డు అంతా గుంతలు ఏర్పడి చిన్నపాటి వర్షం ధాటికి గుంతల్లో నీరు చేరడంతో ఈ రోడ్డుపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. సమస్యను గమనించిన 5 వార్డు కౌన్సిలర్ భర్త బిఆర్ఎస్ నాయకులు కొత్త భాస్కర్ గౌడ్ దగ్గరుండి తాత్కాలికంగా మొరంతో గుంతలుగా ఉన్న రోడ్డును పూడ్చేపించారు. ఈ రోడ్డు మరమ్మతులు చేయించినందుకు బండ్లగూడ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# సాయిబాబా ఆలయంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పూజలు



**మౌలాలి, జూలై 21, (ప్రజాజ్యోతి):** గురుపౌర్ణమి పురస్కరించుకుని ఆదివారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్ లోని సాయిబాబా ఆలయాన్ని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలో ఆమె పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు తీర్ధప్రసాదాలు అందచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి..!

– ఘనంగా పోచమ్మ మైసమ్మ బోనాల వేడుకలు



**నందిగామ, జూలై 21(ప్రజాజ్యోతి)** నందిగామ మండల పరిధిలోని మొదళ్లగూడ గ్రామంలో పోచమ్మ మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి, మాధవి, రవీందర్, గ్రామ–స్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





**చేవెళ్ల జూలై 21(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలో శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యసాయిబాబా మందిరంలో దేవత మూర్తులకు ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ పాలు పంపిణీ చేశారు. గురుపూర్ణిమ సందర్భంగా సత్యసాయి మందిరంలో 40 మంది సామూహిక శ్రీ సత్యసాయి వ్రతాలలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ సేవా సభ్యులు మహిళా సభ్యులు భక్తులతో కన్నుల పండుగగా ప్రధాన వీధులలో ఊరేగించారు. గురుపౌర్ణిమ సందర్భంగా గురువులను సన్మానించారు. అనంతరం స్వామివారికి మహా మంగళ హారతి ఇచ్చి నారాయణ సేవతో కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ప్రజలందరికీ గురు పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 90 మందికి పైగా సత్య సాయి సేవ సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఇటీవల యెన్కెపల్లి గ్రామానికి చెందిన
# బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండెపోటుతో మరణించిన కృష్ణ

– 1997 జిల్లా పరిషత్ స్కూల్ అజీజ్ నగర్ చదువుకున్న స్నేహితులు కృష్ణ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు



**మొయినాబాద్ జులై 21 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు న్యాలటి కృష్ణ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో. ఆదివారం సాయంత్రం అజీజ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1997 లో 10 వ తరగతి పూర్తి చేసుకున్న స్నేహితులు అందరూ కలిసి కృష్ణ కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు

# రాయికోడ్‌లో ఘనంగా ఊరడమ్మ బోనాల ఉత్సవం



**సంగారెడ్డి జూలై 21( ప్రజా జ్యోతి)** మండల కేంద్రమైన రాయికోడ్ లో గ్రామ దేవత ఊరడమ్మకు గ్రామస్తులు ఆదివారం వైభవంగా బోనాలను సమర్పించారు. ముందుగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలు బోనాలు ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాలు, శివశక్తుల విన్యాసాల మధ్య భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ఒడి బియ్యం పోసి పాడిపంటలు బాగా పండి, ప్రజలందరూ సుఖశాంతులతో చల్లగా ఉండేలా దివించాలని అమ్మవారికి మొక్కుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు చిన్నారులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహ పద్మిని దామోదర్
# వివాహ వార్సికోత్సవ సందర్భంగా విఠలేశ్వర స్వామి ఆలయంలో పూజలు



**వట్పల్లి జులై21(ప్రజాజ్యోతి.** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, సైన్స్ %డ% టెక్నాలజీ శాఖ మాత్యులు గౌరవ నీయులు శ్రీ దామోదర రాజనర్సింహ శ్రీమతి పద్మిని దామోదర్ గార్ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఖాదిరాబాద్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రుక్మిణీవిఠలేశ్వర స్వామి ఆలయంలో ఆ దంపతుల పేరు మీద అర్చన చేయడం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో వట్ పల్లి మండల అధ్యక్షులు ప్రతాప్ రమేష్ జోషి,మరియు ఖాదిరాబాద్ గ్రామ ప్రజలు సంగప్ప, ఈశ్వరయ్య , నాగయ్య, మేతరి రాములు,రుద్రారం రాములు, మల్లేశం, బిక్షపతి, మల్లారెడ్డి,మోహన్ రెడ్డి, కిష్ట గౌడ్, క్రిష్ణ, డి. ఇస్మాయిల్, టి.ఖాజా, డి. అరిఫ్, సిద్దప్ప ,%జూనవీ% కొన్యాల రాజు ముదిరాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రుణమాఫీ నిర్ణయం చరిత్రత్మకం

– చేవెళ్ల మండలం మైనార్టీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్

**చేవెళ్ల జూలై 21(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ రైతు రుణమాఫీ నిర్ణయం చరిత్రత్మకమని చేవెళ్ల మండలం మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ అన్నారు. ఆదివారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిలబెట్టుకుందన్నారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా అని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ ఒకేసారి రైతు రుణమాఫీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఒకేరోజు లక్షలోపు రుణాలు ఉన్న రైతులందరికీ రుణాలను మాఫీ చేయడంతో పాటు మూడు విడతల్లో 2 లక్షల రుణాలను ఆగస్టు 15 వ తేదీ లోపు మాఫీ చేస్తుందని ధీమా వ్యక్తం చేస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో రైతులందరికీ రెండు లక్షల రుణాలు మాఫీ చేసి అప్పుల ఊబి నుంచి రైతులను రుణ విముక్తిని చేశారని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన రైతు రుణమాఫీ నిధుల విడుదల చేయడంతో అన్నదాతల ఆనందానికి అవధుల్లే లేకుండా పోయాయన్నారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రుణమాఫీ కాక చాలామంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చిందన్నారు. రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు.



## లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా మూడవ రాం బాల్ నాయక్

**కేశంపేట జూలై 21 ( ప్రజా జ్యోత** తెలంగాణ రాష్ట్ర లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా రాంబాలనాయక్ ఎన్నిక కేశంపేట మండల పరిధిలోని ఎక్లాస్కం పేట గ్రామపంచాయతీ పరిధిలోని పొడగుట్ట తండా కు చెందిన రాంబాల నాయక్ 1997 నుండి లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక సభ్యులుగా మహబూబ్నగర్ జిల్లాలో గిరిజన హక్కుల కోసం తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించాలని మా తండాలో మా రాజ్యం రావాలని నినాదంతో ఏర్పడిన లంబాడి హక్కుల పోరాట సమితి సంఘంలో పనిచేస్తూ మహబూబ్నగర్ జిల్లాలో ఎన్నో పోరాటాలను చేశారు ధర్నాలు రాస్తారోకోలు చేసి నాయకునిగా ఎదిగాడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 2001 నుండి కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేశారు రాష్ట్రంలో తొలి ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారు రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షునిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు ట్రైకార్ చైర్మన్ డైరెక్టర్ తేజ నాయక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు గిరిజనులకు ఏ అన్యాయం జరిగిన నిరంతరం వారి పక్షాన ఉండి పోరాడుతానని తెలిపారు వర్కింగ్ ప్రెసిడెంట్ గా భారత్ చవాన్ అదిలాబాద్ రామవత్ సక్రు నాయక్ నల్గొండ జిల్లా నారా ప్రతాప్ కామారెడ్డి ప్రధాన కార్యదర్శులుగా ఇస్లావత్ అశోక్ నాయక్ ముఖ్య రమేష్ నాయక్ బిక్షం నాయక్ సూర్యాపేట జిల్లా అజ్మీర్ స్వామి నాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్ర కార్యదర్శిగా విస్లావత్ చంద్ర నాయక్ మహబూబ్నగర్ జిల్లా రవి నాయక్ రంగారెడ్డి జిల్లా అశోక్ జాదవ్ భానోత్ నందాలాల్ నరేష్ రాథోడ్ వెంకటేష్ నాయక్ భానోత్ రవీందర్ నాయక్ కోశాధికారిగా చందు నాయక్ లీగల్ అడ్వైజర్ గా కేసు చిన్ననాయక్ నియమించినట్లు తెలిపారు



## లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం.. వ్యక్తి మృతి

– తమ్మలోనిగూడ గేటు సమీపంలో రోడ్డు ప్రమాదం


**యాచారం, జూలై 21 (ప్రజాజ్యోతి):** రోడ్డుపై నిలిపి ఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మలోనిగూడ సమీపంలో ఈ రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. సిఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల మేరకు కొత్తపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల మల్లేష్ (30) డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు. మల్లేష్ ద్విచక్ర వాహనం (బిఆర్ నం ఎపి 11 ఆర్ 4512) పై మాల్ నుంచి కొత్తపల్లి గ్రామానికి తన వదినను తీసుకొని తిరిగి వస్తుండగా తమ్మలోనిగూడ గేటు సమీపంలో ఎలాంటి సిగ్నల్స్ లేకుండా అజాగ్రత్తగా రోడ్డుపైన నిలిచి ఉన్న లారీ (బిఆర్ నం ఎపి 16 టీవీ 5112) ని ద్విచక్ర వాహనం ఢీకొంది. మల్లేష్ తలకు బలమైన గాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో గాయపడిన తన వదినయైన అనసూయను చికిత్స కోసం మాల్ లోని సమీప పీపుల్స్ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

## వ్యవసాయ శాఖ - రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ

**కేశంపేట జూలై 21 ( ప్రజా జ్యోతి)** కేశంపేట మండలం పరిధిలోని ఆయా గ్రామాల రైతులు రైతు బీమా కోసం 5ఆగస్టు2024 లోపు దరఖాస్తులు చేసుకోవాలని అగ్రికల్చర్ ఏవో తెలిపారు కొత్త పట్టాదారు రైతులకు జూన్ 28 వరకు పట్టా పాస్ బుక్ వచ్చిన వారికి ఇంతకుముందు కూడా రైతు బీమా చేసుకొని రైతులకు మాత్రమే ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు గతంలో భీమా చేసుకున్న రైతులు బీమలో మార్పులు చేర్పులు ఆధార్లో లేదా నామిని చనిపోతే మార్పులు కొరకు చివరి తేదీ జూలై 30 తారీఖు వరకు చేసుకోవచ్చని అన్నారు కొత్తగా పాస్ బుక్ వచ్చిన రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి రైతు బీమా రైతు పట్టాదారు పాసుబుక్కు లేదా ఎమ్మార్వో గారితో డిజిటల్ సంతకం అయినా ఉండాలి లేదా డిఎస్ ఫేవర్ ఉండాలి దానితోపాటు రైతు ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు నామిని మైనర్ అయితే అపాయింట్ మేజర్ అయి ఉండాలి వీరిద్దరివి ఆధార్ కార్డు జిరాక్స్ ఏఈఓ సమక్షంలో దరఖాస్తు మీద సంతకం చేసి ఇవ్వాలి 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతు లు మాత్రమే ఈ రైతు బీమా వర్తిస్తుంది ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల ఉన్న రైతులకు భీమ వర్తిస్తుందని అగ్రికల్చర్ ఏవో శిరీష తెలిపారు

## సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు

**జమ్మికుంట,జూలై21( ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణపతి శిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల ప్రసాదాచార్యులు, సముద్రాల కిశోరాచార్యుల ఆధ్వర్యంలో దేవతా ఆరాధన హోమం, పూర్ణాహుతి, పంచామృత నవగ్రహ అభిషేకం, స్వామివారి దివ్యదర్శనం, నిత్య అర్చన, మధ్యాహ్నం హారతి, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు... మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు..సాయంత్రం ఆలయంలో సంధ్యాహారతి, పల్లకి సేవ, రాత్రి హారతి, పఫలింపు సేవ, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు.., శ్రీమాన్ పర్యవేక్షణలో , శ్రీ షిర్డిసాయి సేవా సమితి హౌసింగ్ బోర్డు కాలనీ, లక్ష్మీ గణపతి షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణిమ మహోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, రుత్వికరణము, అఖండ దీపారాధన, పూజ, సాయిబాబా వారికి పంచామృత స్నానం, పంచసూక్తి అభిషేకం జరుగునని తెలిపారు. మధ్యాహ్నం హారతి అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ చైర్మన్ సంపత్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి

- ప్రయాణ సమయంలో ఆభరణాలు పట్ల జాగ్రత్తగా వహించాలి
- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి



**జమ్మికుంట,జూలై21( ప్రజా జ్యోతి):** సైబర్ నేరాల పట్ల ప్రజలు, మహిళలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి అన్నారు.ఆదివారం జమ్మికుంట పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో ప్రయాణికుల తో సీఐ రవి మాట్లాడుతూ ప్రయాణ సమయంలో మహిళలు చైన్ స్నాచర్ల బారిన పడకుండా ,అలాగే మాయమాటలు చెప్పి బ్యాగులు దొంగతనాల చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తగు అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ను క్లిక్ చేస్తే, మీ మొబైల్లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ఫ్రీ నం బర్కు డయల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతులు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు.

## వీడని ముసురు సాగని పనులు





**నాగిరెడ్డిపేట్,జులై 21(ప్రజాజ్యోతి):** తుఫాన్ ప్రభావం వల్ల గత రెండు రోజులుగా మోస్తరు వర్షం కురిసింది. ఆదివారం రోజంతా ముసురు అలుముకుంది ఎడతెరిపిలేకుండా వర్షపు చినుకులు కురుస్తూనే ఉన్నాయి. దీంతో జనజీవనం కొంత స్తంభించింది జనాలు ఇంటికే పరిమితయ్యారు కొద్దిరోజులుగా వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తుఫాన్ కారణంగా కురిసిన ముసు-రుతో రైతులు సంతోషంగా ఉన్నారు. రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో వానకాలం పంటలకు ప్రాణం పోసినట్లు అయ్యింది.అయితే ఇప్పటి వరకు అడపా దడపా కురిసిన వర్షాలకు మండలంలోని ఆయా ప్రాంతాల్లో రైతులు వరి నాట్లు వేశారు.రెండు రోజులుగా కురిసిన ముసురుకు ఆయా పంటలు జీవం పోసుకోనున్నాయి. అయితే ఆదివారం తెల్లవారుజామున నుంచి వర్షం ముసురుతో రోజంతా కురిసింది. ఉదయం నుంచి చిరుజల్లులు కురువగా సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ఎడతెరిపి లేకుండా మోస్తరు వర్షం కురిసింది. ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడ్డారు.మండలంలోని ప్రజలు వాణిజ్య,వ్యాపారస్తులు, వృద్ధులు ఇండ్లకే పరిమితమయ్యారు.గ్రామీణ రహదారులతోపాటు మండలంలోని పలు విధులు రోడ్లు చిత్తడిగా మారాయి. రోజంతా కురిసిన ముసురుతో ప్రాజెక్టులోకి, వాగులు, వంకలు చెరువులలో కొద్దిపాటి వరదలు మొదలయ్యాయి. ముసురు కురవడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ రక్తదాత అవార్డును అందుకున్న సామల సంతోష్ రెడ్డి



**సదాశివనగర్, జూలై 21 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన సామల సంతోష్ రెడ్డిని మెడల్, శాలువతో సత్కరించి మెమోంటో ఉత్తమ రక్తదాత అవార్డును అందించినట్లు ఆదివారం తెలిపారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 11 వ వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాద్ లోని ముషీరాబాద్ వైశ్య బాలుర హాస్టల్లో ఏర్పాటు చేసిన ఉత్తమ రక్తదాతల అవార్డ్ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తెలంగాణ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ మాజీ టూరిజం చైర్మన్ శ్రీనివాస్ గుప్తా,సేవదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నీల బాలు 42 సార్లు రక్తదానం చేసినందుకు సామల సంతోరెడ్డిని అవార్డుకు ఎంపిక చేసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా సంతోరెడ్డిని గ్రామ పెద్దలు, య-ువకులు, పలువురు అభినందించారు.